UNIVERSAL LIBRARY
OU_204752
UNIVERSAL LIBRARY

OUP—552—7-7-66—10,000

**OSMANIA UNIVERSITY LIBRARY**


Call No. T 81.6/R19P Accession No. T 2730

Author రంగనాథరావు, [illegible].

Title [illegible].

This book should be returned on or before the date last marked below.

# ప్రేమలత



# ప్రేమలత

[ ఖండకావ్యము ]

పన్యాల రంగనాథరావు

నవ్య సాహిత్య పరిషత్తు,
గుంటూరు.

T. 2730

Checked 1965

రచన: ౧౯౪౦. ప్రచురణ: ౧౯౪౭.

శ్రీ కృష్ణా ప్రింటింగు వర్క్సు,
అనకాపల్లి.

ఆంగ్లమున కీట్సు కవికృతమగు 'ఇసబెలా' లోని ఇతివృత్తము ఈ చిన్ని కావ్యమున కాధారము. కీట్సు కవిత్వములోని కొన్ని భావములు కూడ స్వేచ్ఛగా వాడుకొన్నాను. ఇది అనువాదము కాదు.

శ్రమను విస్మరించి, అత్యంత ప్రేమాభిమానములతో ఈ రచన నాదరించి పరిష్కరించినవారు శ్రీదివాకర్ల వేంకటావధానిగారు. వారియందు నాకుగల గౌరవము చాటుకొనుట కేవిధాన నా కృతజ్ఞతాంజలి సమర్పింతును?

కృతికర్త.

పూలవనమ్ములోనఁగల పుష్పాడితీనెలమీద హొంతనే
పేహాకా. పప్లాళించుటకు నిచ్చుమనమ్మునపుట్టై నంతలో
మేలిముసుంగు తోసిహొని మెల్లఁగ కిన్నెర కంఠనాద మే
మూల మెలంగి వచ్చినదొ. ముగ్ధఁదనైతిని విన్నతోడనే.

తీయని దా స్వరమ్మనుమతించిన దీ స్వరకల్పనమ్మిటుల్
నేయఁగ. దాని ఆవతిని చెంది నమస్కృతిఁజేసి వచ్చితిన్:
లేమెడఁదల్ తపింప కదళీఫలపాకములిచ్చు మాతెసుం
గేయతనాన తీయఁదనమిచ్చి పరిపుల్లత నంచుఁగావుతన్.

౧

అవనితో నాటిసంబంధమంతరింప,
భాస్కరుఁడు మెలమెల్లఁగా పడమటిదెసఁ
బట్టిపోవుచునుండెను, ప్రణయినీవి
యోగము భరింపలేని ప్రియుని విధాన.

మేను పులకించునట్టులు మెల్లమెల్ల
పిల్లవాయువు లిట్టట్లు వీచుచుండె
పూలు విడిపోయి పరిమళములను నింపె
నాటి సాయాహ్నమందు పూఁదోటలోన.

అలలుగ గాలివీచు సమ
యమ్మున చక్కిలింతకల్ల, నా
రులు కలకల్ల కల్లనెడి
కూతలతో ల మవెట్టుచుండఁగన్
లలితపదాలు మెల్లఁగ మె
లంగుచు తాళము వేయుచుండ, కో
మలియగు కాంతయొక్కరిత
మందముగా నగుచెంచె తోటకున్.

అందము చిందులాడు వద
    నాంచల మందొక చిన్నినవ్వు, మె
త్తందనమెల్ల నుట్టిపడు
    తత్పరదృష్టులలోని దైన్యముఁ,
మందముతోడ ముందునకు
    మళ్ళెడి ముగ్ధత, ఇన్ని చూడఁగఁ
సుందరి త్రోవ తప్పెనను
    చుఁ, భ్రమఁగొల్పును చూచువారికిన్.

వయసు వచ్చినట్టి బాలికారత్నమ్ము
ప్రేమంత యటన్న పేరుగలదు-
లేతహృదయమందు లేచి తొంగిసలాడు
నుబుకు యౌవనమ్ము సొబగులూర.

అందమును కూర్చు నగలు లేవామె దేహ
మునకు, కంఠమందొక్కటే బొగడదండ
దక్క, అదె పెక్కునగల అందమ్మునిచ్చు
చున్న రతనాలహారమై ఒప్పుచుండె.

అవసరముగునె ఆమె దేహమున కెట్టి
నగలయిన గాని? ఆమె అందమ్మె చాలు
ప్రకృతి దేవిప్రసాదలబ్ధమది — ఆమె
సహజ సౌందర్యమునకిల సాటిగలదె?

పదునైదైన వసంతముల్ చనని లే
బ్రాయమ్మునందెన్నియో
ఎదలో కోరికలూర, జవ్వనపు సొం
పింపై గుబాళింపగన్,
వదనం బంబుజబింబసన్నిభపు లా
వణ్యమ్ముతో నొప్ప, ఆ
ముదితారత్నము మేన నూతనములై
మొలకెత్తె విద్యుత్ప్రభల్.

జారుచున్న పయ్యంటను చక్కజేసి
కొంచు కుచ్చెళ్లు సవరించుకొంచు, మాటి
మాటికిని నలుదిక్కులం బ్రణయదృష్టు
లను ప్రసారించుచుండె నా వనరుహాక్షి.

ఎవ్వరికోసమా లే
జవ్వని పూదోటలోన సాయాహ్నమునన్
సవ్వడిసేయక వచ్చెనో
ఎవ్విధముగ కలియునో, అదేకారణమో!

కనుమేర దృష్టిలో కనుపింప నేదైన
కనులకే త్రిప్పి తా కలయజూచి
కలకలమంచు నాకులు శబ్దమిచ్చిన
కనులాత్రమున త్రిప్పుకొనుచు నరసి

తనవెన్క నేదో శబ్దము విన్పడెనంత
తనదృష్టి అటుత్రిప్పి దద్దరిల్లి
తనపైట ప్రక్క గల్గిన గులాబీపుల్లు
తగిలి బిగిసినంత తల్లడిల్లి

కన్ను లింతింత జేసి, అక్కాంత ఎవరి
కోసమో కండ్లు కాయుచు కాసినట్లు
క్షణము యుగముగ భావించుకొనుచు తిరుగు
చున్నదా పూలతోటయం దన్ని దెసల

ఒక్కపరి మల్లెచెంతకు చక్కబోయి
ఆ ప్రసూనమ్ముతో మాటలాడినట్లు,
'ఎరుకసేయుము నెచ్చెలీ! ఈక్షణాన
నా హృదయమును, నాదు మనోహరునకు.

'వట్టిమాటలటంచును పల్కెదేమొ!
నీపయిన ఒట్టువేయుచుంటిని గులాబి
సఖియరో! నేను తప్పక సఖునితోడ
చెప్పదలచితి హృదయమ్ము విప్పికొనుచు.

ఇట్లు నవ్వుచు పల్కి ముద్దిడుకొనెను గు
లాబి, సంపెంగ, జాజి, మాలతి లతాంత
ములను పరిమళములు తనముఖమునిండ
పట్టిపోయెనేమో అని భ్రాంతి గొల్ప.

తానారీతి లతాంతసంతతుల చెం
తన్, లేవిహారమ్ములన్
నానారీతులు. ధ్యానమన్యము యుం
డన్, జల్లుచున్ డెందమం
దానందమ్మున తేలుచున్, చెలగుచు
న్నంతన్, వనీప్రాంతమం
దా నారీమణి ఆలకించె నొకవిం
తౌ కల్కలా శబ్దముల్.

చిన్నినవ్వొక్కటి తళుక్కుమన్న పెదవు
లటమటింపంగ నాదెసనరసి, ఏమొ
మరల వినబడునో, లేక మనుజులెవ్వ
రైన కనుపింతురేమొ యటంచు నిలిచె.

చెట్టు చాటును చేసికున్నట్టి కుసుమ
కోమలుండొక డామెకు గోచరించె,
తనశరీరము పులకరింతల మెలంగ
తన కెరుకలేక మల్లె నేలను పడంగ.

నూత్నయౌవనంపు నూనూగు పుప్పొళ్లు
పొటమరించు దేహమును గలట్టి
కోడెప్రాయమ్మైన కోటి యందాల మ
నోహరుండతడు మనోహరుండు.

నూగుల నెత్తు మీసముల
నూత్నవయస్కుఁడు, సుందరాంగుఁడై
దాగిన జవ్వనంపుటెడఁ
దన్ పలుకోరిక లీనువాడు, నా
జూగగు కళ్ల నవ్వొలుకు
చూపులవాఁ డతఁడంత నామెతో
దాగుడుమూత లాడుటకు
తప్పుకొనెన్ మరియొక్కచోటికిన్.

ఒకమాఱిపొదచాటునన్, మరియు వే
రొక్కొక్కమాఱెచ్చటో,
ఒకమారింకొక చెట్టుచాటునను, వే
రొక్కొక్కమాఱిర్వురున్
ఒకటై చేతులు కల్పుకొంచు, వనమం
దుయ్యాలలో మాటిమా
టికి నూగన్ దివిషత్ప్రపంచముగ నుం
డెన్ పూలతోటంతయున్.

స్నేహమున చేతులంగల్పి చెంత చెంత
చేరి కండ్లలో కండ్లను చేర్చిచూడ
కౌగిలింతలలో కాల మేగిపోయె
గంటలన్నియు నొకత్రుటికాలమయ్యె.

పెదవులందలి చిఱునవ్వు లదరుచుండ
కళ్ల నానందబాష్పముల్ గప్ప, నాత
డామెచేతులు తనహృదయాన నద్దు
కొనుచు పల్కె నిట్టులు ప్రేమ తొణుకులాడ.

‘చెలియా! ప్రేమలతా! భ్రమించితిని నీ
స్నేహమ్ము నిన్నాళ్లు, నిన్
కలియన్ వేళయుచిక్కలేనియెడ, సౌ
ఖ్యమ్మన్నదే లేక, వ్యా
కులతన్ జెందె నెడంద, నీవు నను సం
కోచించినా వింక, నే
పిలువన్ పల్కవటంచు నెంచితిని, త
ప్పేసుమ్మి, మన్నింపుమా!

‘దోసిలినిమోడ్చి వేడుకొందును త్వదీయ
ప్రేమపూరితమగు క్షమాభిక్ష కొఱకు—
ప్రియునితప్పులు మన్నింప ప్రియసఖియగు
ప్రణయినికి దక్క అన్యులెవ్వరికి తరము?’

అతనిమాటలు చేష్టలు నరసి ఆమె
ముసిముసిగ నవ్వుకొని లోన మురిసిపోయి
అతని క్రీగంట చూచి తాననియెనిట్లు
పలుకులోన చమత్కృతి తళుకులాడ.

'అక్కటా! ఏటిమాటలను
నాడితి? నీవొక మోసగాడవై
మక్కువచూపు మాటలను
మార్చిన చాలునె? ఇంతమాత్రమా
వొక్కటి పల్కుపల్కు, నిక
నూరక నిట్టులె లొంగిపోదునం
చెక్కడ నేర్చుకొంటివి? భ
లీ! బలె నేర్పునఁబల్కినాడవే.

'దినమున కొక్కసారయిన
తీయని నీవదనారవిందముం
గనులను చూడకున్న యెడ
గాంచగలే నితరాలు, నా యెదం
దను నిలుపంగ లేననుచు
నమ్మక మయ్యెడు నట్టి బల్కు, ఏ
డనో పయనమ్ము కట్టితే, క
టా! ననుపూర్తిగ నేమిచేసితో!'

అనుచు కొంతకాలమును వైన పరియాచ
కములతోడ సంతసమున తేలి,
కలసి పదము పాడి కిలకిల నవ్వును
ప్రణయచేష్టలెన్నొ పరగ జేసి.

క్షణ మూరకున్నదయి స
ల్లీనదవ్పుడా కుసుమకోమలి ప్రియునితోడ న్
కనుకొలకుల బాష్పమ్ముల
కణమ్ములన్నియును మందగఁ జెప్పసాగెఁ.

'అనుఁగు నెచ్చెలికాఁడ! ఏదినము నాదు
హృదయమును దొంగిలించి నీ వెదను బెట్టు
కొంటివో, నాఁడె అర్పించుకొంటి నాస
మస్తమును నీకు, నిన్నె నా మది దలంచి.'

'ఈ యెడబాటు లింక మన
కన్ని దినా, [illegible]పటి ప్రేమలో
నాయెద దేవులాడు మము
దామ్ము యుగమ్ముగ లోన భావముల్
చేయుచు నుండె, ప్రేమమయ
జీవుల వేర్పరించి, లేమొదల్
గాయమొనర్చి నంతటి సు
ఖమ్ము పరాత్పరుఁడన్నవానికిన్.

'ధనవంతుఁడగువాని హస్తములకుఁ
దానమ్ముగావింప, మం
తనముఁ జేయుచు, నా సహోదరులు, నా
నాతిరుల సం[illegible]

మ్మును నానుండియు వేరొనర్చిరి, ధన
మ్మునఁ జూడ, పాపాత్ములౌ
మనుజుల్ ప్రాణములైన లెక్కగొనరిం
పఁ బూనరయ్యో, విధీ!

'మన రహస్యమైన ప్రేమమున్జూచిరో
మనసుఖమ్ము వారి కనుపడదో!
ధనమె లోకమున ప్రధానమ్ముగా నెంచు
వారు, మనసుఖమ్ము వారికేల?'

కంఠమందలి మాటలు గద్గదింప
మోము ప్రక్కకు త్రిప్పి, ఆముగుద కొంత
పొంగి పొరలెడి దుఃఖమ్ము మ్రింగుకొన ప్ర
యత్నమును చేయుచుండె నాయాసపడుచు.

కష్టసుఖముల మాటలు కలియునపుడు
దుఃఖములు సంతసాలను తొలగజేయు
సంతసమ్ములు దుఃఖాల జంపివేయు,
ఒకటివెనుకనె వేరొకటుండునంటి.

అంత మనోహరుండు కన
కాంగిముఖమ్మును ప్రక్కదిప్పుచున్
మంతనసేయుచున్, తన రు
మాలును తీసియు కండ్లనద్దుచున్;

ఇంతకు నీకు నాకు విధి
ఏమి లిఖించెనో చెప్పశక్యమే?
కాంత! మదీయ లేమొక సు
ఖమ్ముగ నుండునె నిన్ను వీడినన్?

'నీకడన్ గల జ్యోతిలోన గృహము
న్నిర్మించి, అంతస్సుపై
నీకై, నీయధరామృతమ్ము కొరకై
నీ ప్రేమకై యుంటి, నే
నో కాంతా! పరిణయానుబంధమిది, ఎ
న్నో ఏండ్లకున్ పూర్వమే
నీకున్నాకును కట్టివేచె విధి, దీ
నిన్ త్రెంపవేరెవ్వరున్.

'మనసులిరువురకును కలసిన యనంత
రమ్ము వానిని విడదీయ బ్రహ్మకైన
తరముకా, దిట్టి ప్రేమబంధనము తరత
రమ్ము లారని జ్యోతియై రగులుచుండు.

'మదిలోనన్ దయతోడ కాంచెది సుధీ
మంతుల్ సుమీ దేవి! సద్
హృదయుల్, నిల్వగనీడ కొంతసడి, స
న్నీతిగా పెంచుకొ

న్న దయావంతులు, నీసహోదరులు, కాం
తా! చూడకీడెట్లు సే
యుదు, రెంతైన సహోదరీమణి సుఖ
ముల్లమ్ములం దెంచరే?

'నాదు ప్రేమసంభరితమౌ నా అనుంగు
నెచ్చెలీ! ప్రాణసఖి! నేనునిన్నువీడి
బ్రతుకగలనె? క్షణమ్మునే బ్రతుక గలనె?
నీదు ప్రేమామృతము లేక నిలువగలనె?'

అనుచు ప్రియురాలినిన్ చేరుకొనియు నాపె
హస్తములుతీసి ముద్దాడెనతఁడుప్రీతి—
తేనెటీగలకును గూడ తెలియునేమొ
విరిసుమమ్ములలో తేనె ప్రిదులునంచు!

ఆరమణీమణిన్ గలసి
ఆతడు కొంత షికారు పేర సం
చారమొనర్చి, తృప్తిపడ
జాలక, ప్రేమసుధార్ద్రవాహినిన్
కోరికదీర స్నానమొన
ర్చియు నెట్టులో వీడలేక తా
నారతినమ్మువీడి చనె
నంత నెడందనూరడించుచున్.

నాలు గడుగులు నడచి, వెన్కకును చూచి,
వెనుక పాటున పోవుచు కనుల కొంకరి
కొంకరు కనుపించు దాక చూచుకొని, తుదకు
ఏగినా రెట్లో, ఎడమాయె నిండ్ల కపుడు. ౪౩

## ప్రణయాంజలి.

౨

తనఅన్నల్ పలుయాత్రిశాలలను సం
స్థాపించియుఁ గ్రూరులై
తినకూడైనను లేనివారలను, రా
త్రింబ్రొద్దులేకమున్నఁగఁ
ధనమే లక్ష్యముచేసికొంచు, పలుబా
ధల్‌పెట్టి, దేహాలు పిం
డినధారల్‌వలె కారురక్తమును పా
నీయమున్నగా త్రాగుచున్;

తిండినిసైతమీయక సు
క్షీమణులిర్వురు, వారిమాంసముల్
ఖండనసేసి రక్తమున
కల్పుచు, వేపుడు పిండివంటలన్
మెండుగచేసికొంచు, తమ
మిద్దెలనెక్కి బలేహుషారుగా
సొండులుతేరి పొట్టలను
క్షుణ్ణముగా పరిపూర్తి సేయుచున్;

గనులం గ్రుక్కిరి వెండిబంగరులకై
కాంక్షించి, యంత్రాలమ
ధ్యను త్రోయించిరి, వర్తకమ్ములు సునా
యాసమ్ముగా సాగగన్;
అనువైనట్టులు వారినందరిని మా
ర్చ జేసి ప్రాణాలు గై
కొనినా, రింక నవెన్నికష్టములనో
కూర్పించినా రిస్సిరో!

ధనమె తమకు ప్రధానమై కనులు గప్ప
చూడఁగల్గుదురే కష్టమేడగ లదో?
సారమే లేని హృదయాలు వారి, వందు
పూర్తిగా ప్రేమ చల్లారిపోయె—నిజము.

పలువురను కష్టపెట్టి సంపాదనమ్ము
చేసినట్టి ధనమ్మది, చీము నెత్తు
రులు కలసినట్టి ముద్ద, బీదల యుసుర్లు
కూడి కలసిపోయిన యట్లు గోచరించు.

దేహములలోని రక్తమ్ము నాహరించి
పీల్చి పూర్తిగ పిప్పి గావించు హృదయ
ములకు నణుమాత్రమైనను తెలియనౌనె
స్వచ్ఛమైనట్టి ప్రేమరసాల తీపి?

ఏమి నోముల నోచితో ఇట్టి సోద
రుల నడుమ బడినావు, ప్రేమలత! నీవు;
ఏమని విధి లిఖించెనో, నీమృదువగు
నొసటియుం డిట్టు లెన్నాళ్లు మసల వలెనో!

ప్రేమలతామనోహరుల
ప్రేమ ఎటుల్ తెలిసుక్లపక్ష తే
జోమయచంద్రబింబముగ
చూపులలోననె వృద్ధిచెందె, అ
న్నో, మదమెక్కిపోవ, అవ
లీలగ రక్తపిపాస హెచ్చె, నా
కోమలి అన్న లిర్వురకుం
గూడను రోజుకురోజు వృద్ధియై.

వెలుగుచీకటు లొకదాని వెనుక నొకటి
ఎన్ని వచ్చుచు ఎన్నిపోయినవో, ఎవరి
కెరుక? ఏచీకటో వెల్గొ, చిరము కీర్తి
నిలువంబెట్టుకొనగ ప్రయత్నింప రాదె?

దప్పిచే నాలుక తడిలేక వసమందు
గర్జనల్ సలుపు సింగాలవోలె
నరవాసనల్ బట్టి నలుదిక్కులం జూచి
పరువెత్తు రక్తపిపాసుల వలె

చిన్నిచేపలను భక్షింపంగ నోరుల
చాచుకొన్నట్టి మొసలుల వోలె
ఎగిరిపోయెడి చిన్ని ఈగల కనినంత
పొంచి చూచెడి సాలెపురుగుల వలె,

సంచరించెడి ఆ కాలసర్పములకు
మేనరప్రేమబద్ధులౌ సోదరీమ
నోహరుల నిర్మలప్రేమ నోము తెఱంగో
తెలియవచ్చెను, కాల మే తెన్నుగలదో!

తనప్రణయమ్ములో నొకవి
ధమ్ముగ ప్రేమకుటీరమల్లి, చు
ట్టును లతలేరి గ్రుచ్చియు, ప
పటుత్వము సందగ ప్రేమబాష్పముల్
క్షణమొలికించి, ఒక్కనిము
సమ్ము కుటీరములో మనోహరున్
తన ఎడదన్ దలంచుకొని
తా శయనించెను పూలపాన్పుపై.

వెండిబంగారములు తమ వీపులపయి
మోసికొని తిరుగుచున్న మోసకాంతి
కెట్లుగోచరించెనదో, ఈనాటికి,
మెపుడు సమయమ్ము చిక్కెనో, ఎవరెఱుక?

ఆ మనోహర నేత్రమ్ము లందు ప్రణయ
మొకటి తాండవ మాడుచున్న దనుచు
ఎట్లు సోదరు లిర్వుర కెరుకపడెనో —
వారి నేత్రాలు గుడ్డివై పాడుగాను.

తాము గణియించుకొనుచున్న ధనము వారి
కంట్లనొకలాగు పూతయి గప్పివేయు,
తూర్పుపడమరలం దెట్లు తొంగితొంగి
చూడగల్గిరో! ఎటులైన చూచినారు!

జాతియు నీతియున్ తుదకు
జానెడు పొట్టకు తిండికూడ, ఏ
రీతియు లేని నీచునికి,
రేయిబవళ్లును చేతిక్రింద నే
వ్రాతలు వ్రాయుచున్న నొక
ప్రాణికి సోదరినిచ్చుటా! ఇదే
రీతి పొసంగు, నంచు నతి
ప్రీతిగ వార్తలు చెప్పువారికిన్.

పరువుమర్యాదలున్న ఏ పాలకునకో,
తమకు సరితూగు వారికో తప్ప చెల్లి,
పరున, కందును తమక్రింద పనులు చేయు
బానిసకు సతియగు టేవిధాన పొసగు?

అనుచున్ పెక్కుదినాలు వారలు రహ
స్యాలోచనల్ జేసి ఎం
దును వేరే గతి లేకపోగ, నొకటే
తోచెన్, మృత్యుకే సేయగన్
మన దౌర్భాగ్యమనోహరాఖ్యుని, వనీ
మార్గాన గొంపోయి, చెం
చెంతనె దేహమ్మును పాతిపెట్టగ; మదో
న్మాదమ్ము, అంధత్వమో!

అంత నొకదినమున మనోహరుడు, చెట్ల
ఛాయలకు బట్టి ఎటకో పవాస చేయు
చుండ, నెను రేగి, విషపునవ్వొకటి నవ్వి
పలికినా రిట్లు ప్రీతితో, వార లపుడు.

'ఓ చెలికాడ! నీవదన
మొక్క కళన్ గ్రహియించె నేడు, నిన్
చూచిన సంతసమ్ము పొడ
సూపుచు నున్నది, మానసమ్మునం
దోచుచు నున్న దేటికొ వి
నూత్నవిహారవినోదకేళి, మా
తో చనుదెంతువే, మనకు
తోచిన దిక్కుకే కాలుపోవగన్?

'తూరుపు కొండలందు పలు
దుష్టాలు, లేళ్లితరాలు కూడ సం
చారమొనర్చుచున్న వని
నౌఖరి యొక్కడు చెప్పె నిన్న, మా
కోరిక తెల్పుచుంటిమి, స
ఖుండ! వినోదపువేట సల్పగా
కోరికపుట్టె, రమ్మనుచు
కోరుచు నుంటిమి, ప్రాణమిత్రమా!

'ప్రొద్దు పొడమిన కిరణాలు ప్రాకుచు, గాన
లెమ్ము, వేగమ్ము నీవు సన్నద్ధమ్ము కమ్ము'
టంచు వానినిఁ బంపి తా మరిగినార
పుడు, పయోముఖవిషకుంభముల విధాన.

ఆయమాయకుండు మాయమాటలనమ్మి
వారి వద్ద సెలవు బడసి, త్వరితు
డగుచు పోయె వేట యందలి ప్రీతిచే
వేట దుస్తు లంత వేసి కొనగ.

భువిని కష్టసుఖాలు మానవునకు కలు
గునవు డవిముందు చెప్పి వచ్చునె? మనుజుని
తరమగునె భావిజీవిత మెరుగ? ఎప్పు
డేది సంభవించునో గాని ఎవరెరుగరు?

నమ్మిన బంటాతఁడు, ప్రే
మమ్మునఁ బిల్చిరని చాల మది నమ్మియు, వే
గమ్ముగ పయనమ్మయె, న
శ్వమ్మునపయిన్, మేలుగీళ్ల కలుకు తలపకన్.

పోవుచుండ నతని దేవి సౌధాగ్రభా
గాన గోచరించె క్షణము లోన
ఆమె కెరుక సేసె నతడు తనదు ప్రియా
ణమ్ము గూర్చి సంతసమ్ముతోడ.

'దేవి! నీవిడు ప్రేమదీవెనను పొం
    దే భాగ్యమీనాడు, నా
కేవైపైన లభించునా అనుచు ని
    ట్టిట్టైతి, ఎట్టేని, నీ
మోవిన్ గాంచితినేఁడు, ధన్యుఁడను, ఏ
    మో పోవుచున్నానె, కా
నీ, వచ్చే నిముసమ్మదా కెడద ని
    న్నే పల్వరించున్ చెలీ!

'పోయి వచ్చుటకు సుమారు మూఁడుఘడియ
లైనన్నా, నెట్లు నీమోము నరయకుండ
మెలగవలయునో, ప్రేయసీ! తెలియలేదు—
సెలవు—సెలవిమ్ము—శీఘ్రమే చేరుకొందు.'

చెట్టులన్ గుట్టలన్ దాటి చిన్ని చిన్ని
కొండకోనల మళ్లించు కొనుచు నడ్వ
ములపయిన్ వారు శీఘ్రన పోయి పోయి
నిర్ణయమ్మైన స్థలకాన నిలచినారు.

చిందర వందరైన వన
 సీమను, నాలుగు దిక్కు లందు భీ
తిం దలపించు దట్టముగు
 దేవిరి చెట్టును, జంతుజాలముల్;
ఎందును జూచినన్ మనుజు
 లెవ్వరు లేని ప్రదేశ, మిన్నిటన్
సుందరమైన ఆ వనపు
 సోయగ మెంతయు చూడ ముచ్చటా.

కష్టసుఖము లొకేదరి కలుగు రీతి
పాపపుణ్యా లొకేదరి వరలు పగిది
క్రూరతయు శాంతి యొక్కచో కూడు విధము
భయముతో అందములు చాలె వనములోన.

అంత నారక్కసులు మనోహరుని బట్టి
కాలుసేతులు పెనవైచి కాలకూట
విషములో ముంచి, అతని యూపిరిని లాగి
క్షణములో పూడ్చి రొక చెట్టు ఛాయ లోన.

ఏదియో ఘనకార్యమ్ము నిట్టి జేసి
వచ్చితిమటంచు, లోలోన వఱలు చున్న
సంతసమ్మున నీదుచు, చెంతనున్న
తీపి సెలయేటిలో దప్పి తీర్చుకొనిరి.

ఇది సర్వేశ్వరు లీలయంచు సులభ
మ్మె, వాకొనన్, గాని ఆ!
హృదయమ్మెంత తపించి పోయినదో! పో
యెన్ నిండు దుఃఖమ్ముతో,
మదిలో ప్రేమలతన్ దలంచు కొనుచున్
మార్గోగ్ర దిక్తీరముల్;
హృదయమ్మన్నది నేడు శూన్య మయిపో
యెన్ గాదె, లోకానికిన్?

ప్రణయకుసుమ మ్మెటులు త్రుంచ బడిన యపుడు
ప్రాణి ఏకాకియై కడు బాధపడును–
నిర్జనాటవిలోన శాంతి సుఖములను
పొందలేక నశించిపోవును– నిజమ్ము. 34

## భగ్నహృదయము.

# 3

వికసితసరోరుహసదృశవిమలవదన
మున చిరునగవుతో చెల్లి కనుల బడగ,
కొంత తత్తరపాటుతో, కొంత వణకు
తోడ చెప్పిరి సోదరుల్ తోచినట్లు.

'తల్లి! సోదరి! బెంగతో తల్లడిలకు,
అరిగెను మనోహరుండు దేశాంతరమ్ము
తప్పనిసరిగ వచ్చు వర్తకము మీద,
తిరిగి వచ్చును వారము తిరుగకుండ.'

ఆ పసిహృదయము లోపల
చూపునకే అందనట్టి సొగసుఁదనముల్
కాపురము సేయు, వానిని
చేపట్టి అమాయకతయు చేరి వసింపన్.

నమ్మికొన్నావె! నిజముగా నమ్మినావె!
ఎంతటి అమాయకమ్ములో ఈదుచుంటి
వే, కుమారీ! సహోదరుల్ ప్రేమతోడ
మెలగుచున్నారటంచు నమ్మితివె, తల్లి!

ఆసఁవీడి ముసుంగు వేసికొను మ
మ్మా! నీ మనోవల్లభుం
డీసీమఁ గలడన్న నమ్మకము లే
నేలేదు, నీవింకపై
నీ సర్వస్వము చూడఁబోవు, విధి ని
న్నే కోరి ఈరీతిగా
జేసెన్, దీనికి కర్త వేరెవరు? చే
సేదేమి లేదేకదా!

ఏదో చెప్ప నశక్యమా సుఖముకై
ఎన్నాళ్లు నీఆశ? అ
య్యో! దేవి! ఎలుగెత్తి ఏడ్చెదవ? నీ
యుత్సాహ మేమాయె? ఇం
కేదీ నీకు సుఖమ్ము? లోకమున ఏ
దీ నీకు స్థానమ్ము? నీ
మోదమున్ కనలేకపోయెను కదా
పుణ్యాత్ముఁడా బ్రహ్మయున్!

కలతఁ జెందు నిమేషకాలము మనః
కాంతుఁ స్మరింపంగ, వ్యా
కులతఁ జెందును నీడలఁ గని, పరా
కున్ జెందా, కన్నీళ్లంగో

పల కాంచుఁగ హృదయాధినాథుని, భుజం
షఁ మూనె నానాటికిఁ,
వలపుఁ జిక్కి వియోగమునఁబడ సం
ప్రాప్తించునే సౌఖ్యముల్?

అన్న లన్నవారమ్ము లెన్నెన్నో గడిచె
గాని, నీ మనోహరుని జాడాన లేదె?
వెర్రిపిల్లవు, నిటికీ విధము భ్రమలు
పడెదవు, లతాకుమారి! ఈ పాషంభువిని?

తన మనోహరుని తలపునకును రాగ
ఏడ్చి ఏడ్చి తుదకు ఏడ్వ లేక
చిక్కి శల్యమై వసించుచున్నది, అన్న
పానములను కూడ మాని వేసి.

అన్నల నడిగినది ఎన్నియో సారులు
ప్రాణసఖుని యొక్క రాక గూర్చి,
ఇదిగో రేపు వచ్చు-నదిగో ఎల్లుండి వ
చ్చునను భాషణములె వినగ నయ్యె.

ఆ జగత్క్రూరరాక్షసు, లా నరాధ
ములకు ప్రేమలతాదేవి భ్రాంత మగుచు
నిత్యమును కళ్లలో మెలంగెడి విధాన
తోచుచుండగ నిదుర కే దూరమైరి.

ప్రియునితో ప్రేమలత గూడి ప్రేమ తోడ
చెంత కేతెంచి, వే ననుస్మృతు లానప్పు
చున్న రీతిని, సోదరు లెన్నొ ప్రతిది
నమ్మ కనుచుండెఁ, పగటి స్వప్నాల విధము.

ఆ సుకుమారి నిత్యము విలపింప, క
న్నులు రెండు పొంగి కాయలను గాసె
ఆ నెలజవ్వని ఆహారపానమ్ము
లను విసర్జించి శల్యముగ మారె
ఆ లేతరోజాలఁబుట్టి బుగ్గలు మాడి
పాలిపోయి మెఱుంగు కోలుపోయె
ఆ శరీరపు బిక మంతరించియు పాలు
కారు వన్నెల నున్న కాంతి తగ్గె.

తలవని తలంపుగా క్షుసుసలితనమ్ము
వచ్చె నేమో అటంచును భ్రాంతి గొలిపె,
ప్రియవియోగమ్మునంబడి విరహబాధ
ననుభవించుటకేమి నోచినదో గాని.

వెలుగున్ కౌగిలియందు బెట్టుకొనియుఁ
విప్పారి, నల్దిక్కు-లఁ
కలయఁ జూచి, నిమేషకాలమున లో
కమ్మున్ దిగన్ మ్రింగి, చూ

పులకున్ రాని తమస్సు చిన్నదగు న
వ్వున్ నవ్వగా, చాలు ప్రే
మలతాదేవియు, మృత్యుహస్తములకున్
బ్రాప్తించిన ట్లందులో.

ఎన్ని దినముల నుండియో ఇంచుకైన
నిదుర లేనిక తాన, మందిరము చొచ్చి
దేహమును వాల్చె, బడలిక తీర్చు కొనక;
అంత చిన్న నిదుర బట్టె నామె కపుడు.

ఆ నిదురలోన నొక దివ్యమైన తేజ
మామెకు కనంబడియె, అది అంతకంత
కధికమై, కాంతిమంతమై, అత్యుత్తమము,
అమిత తేజయుతమ్మయి అలరుచుండె

చూచుచుండగ క్షణములో గోచరించె
ప్రాణవల్లభుండా జ్యోతిలోన తనకు,
కళ్ల వెంటను బాష్పముల్ కారుచుండ
నిలువబడి యుండె మోము వంచియు సఖుండు.

లేలేతపుప్పొళ్లు తేజవ్వసంపు దే
హాన సలింప కొయ్యగను మారె
ఉంగరాల్ తిరిగిన ముంగురుల్ సొగసును
గోల్పోయి పీచుగ గోచరించె

తెల్లని దేహమ్ము నల్లనై శల్యావ
శిష్టమై నిక్క బాసినటు తోచె
నిత్యమ్ము తాండవించెడి చిరునవ్వు మో
మున మాయమై దుఃఖమును మిగిల్చె.

కళ్లు లోతుకు పోయె, బుగ్గలు మరింత
వాడి పోయెను, రూపు చప్పబడిపోయె,
తన మనోహరు నిట్లు చూచిన లతాంగి
భయము చెందెనో, మూర్ఛనే పడెనో లేక!

'ప్రాణసఖి! భయమందకుమి
నా! సమాగమించి, భవత్ సఖుండనే
మానిని! నెమ్మనమ్ము కను
గా! ఇకపై, ఇకనాకు నీదు మో
మైనను జూచు భాగ్యమును
కన్నంత లేదె? అటంచు నెంతో దుః
ఖాన మనోహరుండు పలు
కన్, ముఖమెత్తె లతాకుమారియున్.

అంతు లేనట్టి దుఃఖమ్ము నణచు కొనుట
కేని తగుశక్తి లేకపోయెను, మనోహ
రునకు, ప్రేమలతాదేవికి సన్నకార!
శిథిలమగు ప్రియులెంత ఏడ్చెదరో గాసి!

అతని కంఠమ్ము పూర్తిగా అదోకలాగు
మారిపోయినదేమొ, సంభ్రమము గొలుప!
అయినన్ ప్రేమవచనాల కంతు లేదు—
ప్రేమ కిల చావు లేదు ఏవేళ కూడ.

అంతట మనోహరుని ఆత్మ అనియె నిట్లు—
పలుకు పలుకున మాధుర్య మొలుకు చుండ,
మధురమున ప్రణయమ్ము కమ్మగను చాట,
కమ్మదనమున కష్ట మైక్యమయి పోవ.

'జరిగిన దాని కింతగ వి
చార మదేల, సఖీమణీ! మని
ద్దరి నిటు వేరొనర్చిన ఉ
దారులు, చిన్నతనమ్మునుండి నన్
దరికిని చేరదీసియు, ము
దమ్మున పెంచినవారు, నీదు సో
దరులని ఎట్లు చెప్పుదు? వి
ధాతృని వ్రాతలు మీర శక్యమే?

'ఓ నాప్రేమలతాకుమారి! విను, నే
నొక్కండనే, ఇట్టు లు
న్నా నీచిట్టడవిన్, తృణమ్ములపొదల్
నాచుట్టు దట్టమ్ముగా

మేనుల్ పెంచగ, చెట్లచాయంబడి, నా
మీఁ దెంతయో మున్న ర
క్తానన్ ముద్దగ కట్టియున్నది, ఎడం
దన్ బాధలం బోవునే?

'రాలిన పత్త్రముల్, ప్రసవ
రాజము లెన్నియో, అల్లలాడు, నా
పై, లలితాంగి! నిత్యమును;
ప్రాణము పోయిన నన్ను పూడ్చి రే
లీలను నీసహోదరులు;
లేతని నీ చిరుబాష్పరాజముల్
రాలిచి నాపయిన్, సుఖిత
రమ్ముగ నన్నొకసారి చేయవే?

'కల వెన్నో ప్రియబంభరమ్ములిట, ఝుం
కారమ్ములన్ జేయుచున్,
కల వీచుట్టు మిణుంగురుంబురువులున్
కాంగిళ్లలో వెల్గుచున్,
కల వింకెన్నియొ సూక్ష్మజీవములు, కాం
తా! కాని, లోకమ్మునం
దలి ఏదీ సుఖమింక? భగ్నమయితిన్
దైవాజ్ఞ ఇట్లున్నదే?

'నన్ను ప్రేమించి, తుదకిట్లు నాకొఱకు కృ
శించి పోతివి, దేవి! నశించి నట్టి
నేను నిను జూచి, చెందుచుంటి నొకతృప్తి
నను వలచినది దేవకన్యక యటంచు.

'బ్రతికిన యన్నినాళ్లు నెటు
వంటి సుఖమ్ములు, నిన్ను గూడి, పొం
దితినో, నెఱింగియుంటిని, మ
దిఁ గలతఁ బడుచున్న నేటి నా
బ్రతుకు నెఱింగి యుంటే, నిట
పాపపు డొంకలలోన రక్తమం
దు తడిసి, మంటిలో కలిసి,
దోసిలి యొగ్గుచు నుంటి నీకయిఁ.

'రమ్మా! నాకొఱ కొకసారి రమ్ము! వచ్చి
ఒక్క నీవేడి కన్నీటి చుక్క నాహృ
దయఫలకమున రాల్చి, మెత్తని త్వదీయ
హస్తమున నన్ను తీసి ముద్దాడుము సఖి!

'ఇదియె నాతుదికోర్కె, పోయెద' నటంచు
నా మనోహరు డటులదృశ్యమయిపోయె,
పొంగిపోయెడి దుఃఖ మాపుకొనలేని
ప్రేమలత కళ్లు కావేరికృష్ణలయ్యె. ౩౦

## పరిణయావేదన.

## 3

బాష్ప కణములతో కట్టు బట్ట తడిసె
కన్ను తెరవని ముద్దరాలై కానుపింప
హృదయము ద్రవించి, కుమిలి, కృశించిపోవ
జీవమున్న శవమయి తోచెను కుమారి.

'అయ్యో! నా నిధానమ్మ! ఎందరిగినావు?
ఇంతలో నెట్లు చిక్కిపోయితివి మృత్యు
హస్తముల లోన, ఏ క్రూరమైన కార్య
మునకు గురియైతివో నాథ, భూమిలోన!

'అనుకోలేదిటువంటి ఘోరమగు కా
ర్యమ్ము లిట్టు లౌనంచు, నే
ననుకోలేదు మదీయ సోదరుల కా
హారమ్ము నీ వౌదువం
చనుకోలేదు మనోహరా! ఇటులు వే
రౌ నీవు నాకంచు, నే
ననుకొంటినే, హృదయాధినాథ! మన ప్రే
మాదర్శ మంచి యులకే?

'నిన్ను న్నన్నను వేరొనర్చి, ధనము
న్నింపంగ, నా సోదరుల్
కన్నుల్ నిండెనె? ప్రేమలేని హృదయా
లన్ నమ్ముకొంటిన్ గదే!
ఎన్నో మేడలు కట్టుకొంటివి, పడి పో
యెన్, ఖడ్గపుం బోటుతో
కన్నీళ్లిట్లు మిగిల్చి పోయినది ఏ
కర్మమ్మొ ప్రాణప్రియా!

'నీవీ లోకము వీడి పోయితివి, ని
న్నే నా నిధానమ్ముగా,
భావంబం దిడుకొన్న జీవితము కా
పాడంగ నేలా? నినున్
చావంజేసిన నా సహోదరుల చెం
తన్ నేను నా పాపపుం
జీవం బుంచగ నేల?— వచ్చెద నినున్
సేవింప నొప్పైననున్.

'కాచుచు నుంటి నీ కొరకు
కన్నులు కాయలు కాచు, ఎన్నినా
ళ్లీ చెలగాటపుం బ్రతుకు
నీదుమ, నీ నగుమోము చూడ నే

వాంచితి, నింతలోన నిటు
వాటి వృథా బ్రతుకైనదే విధీ!
వే చనుదెంచి నీ కనులు
వేడుక ముద్దిడుకొందు నో ప్రియా!'

పరి పరి విధాల నీకీతి పరితపించి
ప్రియునిలో లీనమై పల్వరించు చుండ
భాస్కరుని కిరణాల సాపదలు తోంచె
తూర్పు కొండల పైన విద్యుత్తు వోలె.

చీమ కైనను తెలియక చిట్టడవిని
చేర మనసును దిట్టమ్ము చేసికొనియె
ప్రాణకాంతుని దేహమ్ము పైన రెండు
వేడి కన్నీటి చుక్కలు విడుచు కొనంగ.

చిన్నతనము నుండి సింగారములు జేసి
కన్న తల్లివోలె నున్న దాది
తనదు వెంట రా, పయనమయ్యె కానన
మ్మునకు, ప్రియుని జాడలను కనంగ.

వనములో రాత్రి మంమున మునిగి నట్టి
చెట్లుపస్నున తళ తళల్ జిమ్ముచుండె,
కాని, ప్రియుని బాసిన యట్టి కాంతను గన
జల జల మనుచు కన్నీళ్లు క్షణము రాల్చె.

కొమ్మల మీద శారికలు
కూర్చొని కళ్లను నీళ్లు నింపె, రా
గమ్ములు తీయుచుండెడి పి
కమ్ములు శోకదవాగ్నిలో పడెన్,
కమ్మదనమ్మునం గల శు
కమ్ములు మోములు వాల్చె, సంత సం
దమ్ములు కాననమ్మున న
ణంగెను ప్రేమలతా కుమారితో.

చేతులారంగ పెంచిన చిన్నిపిట్ట
కనుపు సంపత్తి నేమొకి కనదె నెవ్వ
దాది హృదయమున్న ప్రేమ నెన్న తరమమ్మ;
కలదె భువిని, పెంచిన ప్రేమ యెన్న నమ్మ?

కానన మన్ని దిక్కుల నె
కాయెకి వారలు సంచరించుచున్
మేనులనిండ కన్నులను
నింపియు చూచుచు నుండె, సంత ర
క్తాస మెలంగు మన్ననగల
తా వొకటా మునిచూపు వేసెకున్
కానగ నన్యో వాగలకు
కాయము లంపలి శక్తి పోవగన్.

ఆ ముని మాపువేళ నప
రాంబుధి ఎర్రగ మారిపోయె, ఈ
భూమిని రక్తముం గలసి
పోయిన క్రొత్త సమాధి రూపునన్,
కోమలి యైన ప్రేమలత
రున్, హృదయమ్ము ద్రవించి పోయె, నీ
భూమి, నభమ్ములన్, కనగ,
మూర్ఛ పడెన్ తన దాది కౌగిటన్.

ఒక కొన్ని నిముసముల వె
న్క కుమారియు కన్ను తెరచి, నలుదిక్కుల చూ
చి, కలత చెంది 'ప్రియా' అని
ప్రకాశముగ నరచె మనసు పట్టగలేకన్.

తాను తెచ్చిన కత్తి చేతను ధరించి
పిల్ల గోరిని చెల్లగా ప్రేమలతయె
త్రవ్వ. చేతులు వణక నారంభమయ్యె
మతి చలింపగ పిచ్చిగా మారిపోయె.

కొంత తడవైన యంతలో గోచరించె
ప్రాణకాంతునిపై గల వస్త్రమొకటి
దాచి తీసియు హృదయాన అనుకొనుచు
ననుభవించెను స్వర్గ సౌఖ్య మొకమారు.

ఆ కన్యామణి కొంతకాల మాకులా
యాసమ్మోటం చేసికన్
మోకాలా నెడి లోతు త్రివ్వి, తుద కం
దుకే గాంచె ప్రేమా కృతిన్;
చీకాకై, గాలిపూపు మాసియును, వి
చ్ఛిన్నమ్మగానున్న, ఆ
యాకారమ్మును కౌగిలించుకొని, ము
ద్దాడెన్ క్షణమ్మంతటన్.

ఆ మనోహరుని శరీరమంటి యున్న
తలను గైకొని కౌగిటన్ దాని జేర్చి,
ధారగట్టిన కన్నీట తడిసి తడిసి
హృదయభారము తీర్చుకొన్నది రసంత.

ఏ పరిశాంతపు చిరునగ వేచికొనియె
నతని మోమును బ్రతికి యున్నప్పు, డదియె
నేటికీ మృతిలో కూడ కోటి యూద
ములను కూర్చుచు, నృత్యాలు సలుపుచుండె.

వే వేగమె ఆ లేతని
మోహిన్ తన కొంగునందు పొదిగి, ప్రియాణ
మ్మై వెడలిపోయె, దాదియు
గా, వెంటను, నింటి, కంత రాత్రిరి వచ్చెన్.

తన ప్రాణకాంతుని తల నున్నగా దువ్వి
సింగారమును జేసి చెందె తృప్తి
తొట్టి చిన్నది తెచ్చి మట్టితో పూరించి
అందు దానిని పూడ్చి పొందె తృప్తి
తులసి రోజాల మొక్కలు రెండు తొట్టెలో
జేర్చి మొలకెత్తించి చెందె తృప్తి
తన బాష్పముల చేత తడిపివేయుచు నిత్య
మందె ప్రాణముసిల్పి పొందె తృప్తి

ప్రత్యుషస్సున స్నానాంతరమ్ము వచ్చి
పూజ గావించు కొనుచును పొందె తృప్తి —
అదియె తన దైవమం చెంచి, అదియె తనదు
ప్రాణమం చెంచి హృదయాన పడెను తృప్తి.

ఆ లతను దానియంతట నదియె వాడి
పోవ నిచ్చిన-చో నది పొందు తృప్తి-
కాని లోక మన్యుల తృప్తి గాంచగలదె?
నిండు పుష్పమ్ము చెట్టున నుండగలదె?

ప్రతిదినమ్మును నొక తొట్టి పజ్జ చేరి
నిండు కొప్పును గప్పి చింతించుచుండు
చెల్లెలి కదేమి సంభవించినదో కాని
కరకు రక్కసుల కెరుక కష్టమయ్యో.

అన్నము తిన్నగా తినుట
యన్నది పూర్తిగ మానె, తిన్నచో
నన్నలు తొట్టి దీసికొని
ఆవల నే మొఱరింపబోదురో
యన్న భయమ్ముచేత, కడి
హైనను కుత్తుక జారకుండనే,
తిన్నగ తొట్టిఁజేరుకొని
తృప్తినిఁజెందు కవుంగలించుచున్.

క్రూర కార్యమ్ములను చేయువారి కేవి
సాధ్యములు కాకపోవు నీ జగతిలోన?
ఇట్లు లున్నప్పటికి అన్న లెరిగినారు
తన రహస్యమ్ము తొట్టెలో దాచుకొనగ.

అంత నొకనాడు తొట్టెను నపహరించి
తులసి రోజాల మొక్కలు తొలగజేసి
సంభ్రమముతోడ కన్నారు క్షణములోన
తమ మనోహరుని ముఖమ్ము దానియందు.

నిలువక కాళ్లు వణంకె, గిర్రు మనిపిం
చెన్ దేహ, మీ భూమియుం
దలి సర్వమ్మును శూన్యమయ్యె, నిలువం
గా నీడలేనట్లయెన్,

తెలిసెక పోదరికిన్, నిజసుమ్ము లనుచున్
దేశాంతర మ్మేగనా
రలు తోటలన్ తమతోడ తీసుకొనియున్
ప్రాణాలపై తీపిచే.

ఓసి; కూరిత్వమా! ఎంత మోసకత్తె
వని! ఎంతటి నిర్దయాగో నసింతు,
పాపి! హృదయమున్న మనుష్యవా, నమంత?
నీ స్వభావమ్ము నిజముగా నిప్పు గలిసు! —

'ఏదీ! నా ప్రాణనాథు డేడీ?' అటంచు,
ఏ పిశాచమ్ము ఘోషిసు బన్నించె, నల్లు,
తన మనోహారిని తలంచుకొనుము, ప్రకృతి
కోస ప్రేమలతాదేవి లీనమయ్యె. ౩౦

ప్రణయార్పణ.

~~~

ఆ వనమందు కొంతపర
కాపల నీవల సంచరించి, నె
త్తావులలోన లీనమయి
తన్మయమందుచు నుండ, వింటి నా
తావున తెస్గుమాటలు - 'త
థాస్తు — కవీ! రచియించినావ, మా
జీవితగాథ! మేమిదిగొ,
చేరితి మిచ్చట చిన్నిచెట్లమై.'
~~~